కేసీఆర్ బస్సు యాత్ర

(మొదటిపేజీ తరువాయి)

పరిశీలించి ఒక నిర్ణయం తీసుకున్నప్పటికీ మరోసారి రూట్ మ్యాప్‌ను క్షుణ్ణంగా పరిశీలించి, మార్పులు చేర్పులు ఏమైనా ఉంటే సూచించాలంటూ కేసీఆర్ నేతలను ఆదేశించారు. ఏయే జిల్లాల్లో ఎక్కడెక్కడి నుంచి యాత్రను ప్రారంభించాలి, ఎక్కడ ముగించాలనే దానిపై ఇంకొంత స్పష్టత రావాల్సి ఉందని తెలంగాణ భవన్ వర్గాలు తెలిపాయి. మరోవైపు బస్సు యాత్రకు అనుమతివ్వాలని రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్‌రాజ్‌ను ఆ పార్టీ కోరింది. ఈ మేరకు బీఆర్‌ఎస్ రాష్ట్ర అధికార ప్రతినిధి కేతిరెడ్డి వాసుదేవరెడ్డి సీఈవోను కలిసి వినతిపత్రం సమర్పించారు. కేసీఆర్ యాత్ర వివరాలను ఆయన ఈ సందర్భంగా వెల్లడించారు. ఎన్నికల సందర్భంగా అధికారులందరూ ఈసీ పరిధిలోకి వస్తారు కాబట్టి, యాత్రకు సంబంధించి తగు భద్రతా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. సమస్యాత్మక ప్రాంతాలను గుర్తించి, వాటిపై ప్రత్యేక దృష్టి సారించాలనీ, అవసరమైతే కేంద్ర బలగాలను మోహరించాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం తమ పార్టీ కార్యకర్తలు, సోషల్ మీడియా ప్రతినిధులపై దాడులకు పాల్పడుతోందని వాసుదేవరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు. బీఆర్‌ఎస్ ఫ్లెక్సీలు, బ్యానర్లను కాంగ్రెస్ నేతలు చించేస్తున్నారని వాపోయారు. మెదక్, జహీరాబాద్ లోక్‌సభ నియోజకవర్గాల పరిధిలో జరిగిన కొన్ని ఘటనలను ఆయన ఈ సందర్భంగా ఈసీ దృష్టికి తెచ్చారు.

నామినేషన్ల దాఖలుకు ఆ ఇద్దరు గైర్హాజరు...

ఒకవైపు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ అభ్యర్థుల నామినేషన్లకు హాజరవుతుండగా, బీఆర్‌ఎస్‌లో అందుకు భిన్నంగా పరిస్థితి కనిపిస్తోంది. ఆ పార్టీ అధినేత కేసీఆర్ బస్సు యాత్రకు సన్నద్ధమవుతున్న సంగతి విదితమే. అయితే ముందుగా ప్రకటించిన షెడ్యూల్ ప్రకారం గురువారం పెద్దపల్లి అభ్యర్థి కొప్పుల ఈశ్వర్ నామినేషన్ కార్యక్రమంలో బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, నిజామాబాద్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ నామినేషన్ దాఖలుకు మాజీ మంత్రి హరీశ్‌రావు హాజరు కావాల్సి ఉంది. కానీ వారిద్దరూ ఆయా కార్యక్రమాలకు హాజరు కాలేదు. బస్సు యాత్ర షెడ్యూల్ ఖరారుపై కసరత్తులు చేయాల్సి ఉన్నందున నందినగర్‌లోని తన నివాసానికి రావాలంటూ కేసీఆర్ సూచించిన దరిమిలా వారిద్దరూ ఆయన వద్దకు వెళ్లినట్టు సమాచారం. అందుకే నామినేషన్ల దాఖలు కార్యక్రమానికి వారు వెళ్లలేకపోయారని బీఆర్‌ఎస్ వర్గాలు తెలిపాయి. మరోవైపు సికింద్రాబాద్‌లో పద్మారావు, నాగర్ కర్నూల్‌లో ఆర్‌ఎస్ ప్రవీణ్‌కుమార్ నామినేషన్ల దాఖలు కార్యక్రమాలకు ఆయా లోక్‌సభ నియోజకవర్గాల పరిధిలోని బీఆర్‌ఎస్ ఎమ్మెల్యేలు హాజరయ్యారు.

రెండో రోజూ 69 నామినేషన్లు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో రెండో రోజూ 69 నామినేషన్లు దాఖలయ్యాయి. ఈ మేరకు రాష్ట్ర ఎన్నికల ప్రధానాధికారి వికాస్‌రాజ్ ఒక ప్రకటన విడుదల చేశారు. ఆదిలాబాద్ (ఎస్టీ), నాగర్‌కర్నూల్ (ఎస్సీ), ఖమ్మం ఎంపీ స్థానాలకు ఒక్కొక్కరు చొప్పున నామినేషన్లు వేశారు. మిగిలిన స్థానాల్లో ఒక్కరి కన్నా ఎక్కువ మంది నుంచి నామినేషన్లు దాఖలయ్యాయి. కాగా మొదటి రోజు 48 నామినేషన్లతో కలుపుకుని ఇప్పటి వరకు మొత్తం 117 నామినేషన్లు దాఖలయ్యాయి. ఈ నెల 25 వరకు నామినేషన్లను దాఖలు చేసేందుకు గడువుంది.

రేపు టీఎస్ఆర్జేసీ పరీక్ష

- హాల్‌టికెట్ల డౌన్‌లోడ్‌కు అవకాశం

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

తెలంగాణ రాష్ట్ర గురుకుల విద్యాలయాల సంస్థ నడుపుతున్న 35 గురుకుల జూనియర్ కాలేజీల్లో 2024-25 విద్యాసంవత్సరానికి ఇంటర్ ప్రథమ సంవత్సరంలో ప్రవేశాల కోసం నిర్వహించే టీఎస్ఆర్జేసీ సెట్ రాతపరీక్ష ఆదివారం జరగనుంది. ఈ మేరకు ఆ సంస్థ కార్యదర్శి సిహెచ్ రమణకుమార్ శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఇంగ్లీష్ మీడియంలో ఎంపీసీ, బైపీసీ, ఎంఈసీలో 35 జూనియర్ కాలేజీల్లో ప్రవేశం కోసం పదో తరగతి పరీక్షలకు హాజరైన రాష్ట్రంలోని 73,527 మంది విద్యార్థులు దరఖాస్తు చేశారని తెలిపారు. వారిలో ఇప్పటి వరకు 60 వేల మంది విద్యార్థులు హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకున్నారని వివరించారు. ఆదివారం ఉదయం ఎనిమిది గంటల వరకు హాల్‌టికెట్లను ష్ట్రజూ:7/ఠీ-యిఎ.ఎస్త్రస్త్ర.స్త్రశీజ.అఅ వెబ్‌సైట్ ద్వారా హాల్‌టికెట్లను డౌన్‌లోడ్ చేసుకునేందుకు అవకాశముందని సూచించారు. హైదరాబాద్, మహబూబ్‌నగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, కరీంనగర్, వరంగల్, ఖమ్మం, నల్లగొండ, రంగారెడ్డి, మెదక్, సిద్దిపేట, సంగారెడ్డి జిల్లా కేంద్రాల్లో ఈనెల 21వ తేదీన ఉదయం 10 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు టీఎస్ఆర్జేసీ రాతపరీక్షను నిర్వహిస్తామని పేర్కొన్నారు.

పాలమూరుకు పట్టిన దరిద్రమే కాంగ్రెస్

- మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

పాలమూరుకు పట్టిన దరిద్రమే కాంగ్రెస్ పార్టీ అని మాజీ మంత్రి సింగిరెడ్డి నిరంజన్ రెడ్డి ఒక ప్రకటనలో విమర్శించారు. నాలుగున్నర దశాబ్దాల ఆ పార్టీ పాలనలో 14 లక్షల మంది పాలమూరు బిడ్డలు ఉపాధి లేక వలస బాట పట్టారని గుర్తు చేశారు. ఇలాంటి వాస్తవాలను పక్కన పెట్టి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తప్పుడు ప్రచారం చేస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ ఏర్పాటయ్యే నాటికి జూరాల, కెఎల్ఐ కింద 13 వేల ఎకరాలు మినహా ఉమ్మడి పాలమూరులో ఎక్కడా ఆయకట్టు లేదని తెలిపారు. 2014లో బీఆర్‌ఎస్ అధికారంలోకి వచ్చిన తర్వాత కేవలం రెండేండ్లలో జిల్లాలోని అన్ని పెండింగ్ ప్రాజెక్టులను పూర్తి చేసి సాగు నీరందించిన ఘనత కేసీఆర్ సర్కార్‌దేనని పేర్కొన్నారు. పాలమూరు రంగారెడ్డి పరిధిలో ఉన్న ఉద్దండాపూర్ కాలువ ద్వారా నీళ్లు తీసుకెళ్లకుండా రేవంత్ తన ప్రాంతానికి లబ్ది చేకూర్చేందుకు నారాయణపేట కొడంగల్ ఎత్తిపోతల పథకం పేరుతో కొత్త నాటకానికి తెరలేపారని విమర్శించారు. తెలంగాణను అన్ని రంగాల్లో పరుగులు పెట్టించిన కేసీఆర్‌ను కన్ను మిన్ను కానకుండా సీఎం మాట్లాడటం సరికాదన్నారు. ఇప్పటికైనా రేవంత్ తన బాషను మార్చుకోవాలని సూచించారు. గత బీఆర్‌ఎస్ సర్కార్ మంజూరు చేసిన విద్యాసంస్థలు, 30 వేల ఉద్యోగాలను తామే ఇచ్చామని కాంగ్రెస్ నేతలు ప్రచారం చేసుకుంటున్నారని విమర్శించారు. మీడియా మేనేజ్ మెంట్, పీఆర్ స్టంట్లతో కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నడిపిస్తోందనిఎద్దేవా చేశారు. ఎన్నికల ముందిచ్చిన హామీలు నెరవేర్చకుంటే జనం కాంగ్రెస్‌ను బండకేసి కొడతారని హెచ్చరించారు.

ఎండావాన

- రాష్ట్రంలో విభిన్న వాతావరణం
- 90 కిపైగా ప్రాంతాల్లో వర్షం
- నిజామాబాద్ జిల్లా గంగారంలో 5.55 సెంటీమీటర్ల వాన
- మాడ్గులపల్లి(నల్లగొండజిల్లా)లో 44.8 డిగ్రీల ఎండ

నవతెలంగాణ బ్యూరో-హైదరాబాద్

రాష్ట్రంలో శుక్రవారం విభిన్న వాతావరణ పరిస్థితులు నెలకొన్నాయి. ఓవైపు భానుడు భగభగ మండుతూ తన ప్రతాపాన్ని చూపగా..అదే సమయంలో పలుజిల్లాల్లో వర్షం కూడా పడింది. శుక్రవారం రాత్రి 10 గంటలకు 90కిపైగా ప్రాంతాల్లో వర్షపాతం నమోదైంది. నిజామాబాద్ జిల్లా ఇందల్వాయి మండలం గంగారంలో అత్యధికంగా 5.55 సెంటీమీటర్ల వర్షం పడింది. నిజామాబాద్, రంగారెడ్డి, నల్లగొండ, రాజన్నసిరిసిల్ల, నాగర్‌కర్నూల్, సంగారెడ్డి, యాదాద్రి భువనగిరి, వికారాబాద్, జనగాం, పెద్దపల్లి, ఆదిలాబాద్, వనపర్తి, నారాయణపేట, సిద్దిపేట, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, జగిత్యాల, కామారెడ్డి, నిర్మల్ జిల్లాల్లో పలుచోట్ల వర్షం పడింది. మొత్తం 18 ప్రాంతాల్లో మోస్తరు వానపడగా, మిగతా ప్రాంతాల్లో తేలికపాటి వర్షం కురిసింది. వచ్చే మూడ్రోజులు కొంతమేర ఉష్ణోగ్రతలు తగ్గే అవకాశముందని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. వచ్చే ఐద్రోజుల పాటు రాష్ట్రంలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు పడే సూచనలున్నాయి. 30 జిల్లాల్లో 40 డిగ్రీలకుపైగా ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. నల్లగొండ జిల్లాలోని మాడ్గులపల్లి, వేములపల్లి, దామరచర్ల, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని భద్రాచలంలో అత్యధికంగా 44.8 డిగ్రీల గరిష్ట ఉష్ణోగ్రత నమోదైంది. కట్టంగూర్(నల్లగొండ) 44.7 డిగ్రీలు, సుజాతానగర్(భద్రాద్రి కొత్తగూడెం) 44.6 డిగ్రీలు, చాప్రాల్ (ఆదిలాబాద్) 44.6 డిగ్రీలు, ములుగు 44.6 డిగ్రీలు, తిరుమలగిరి సాగర్(నల్లగొండ) 44.6 డిగ్రీలు, అల్లీపూర్(జగిత్యాల)44.5 డిగ్రీల చొప్పున గరిష్ట ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయి.

రెండో రోజూ భారీగా నామినేషన్లు

51 మంది అభ్యర్థులు దాఖలు

- ప్రధాన పార్టీల అభ్యర్థుల తరపున కొంతమంది మొదటి సెట్టు నామినేషన్
- స్వతంత్రులూ రంగంలోకి..

నవతెలంగాణ- విలేకరులు

లోక్‌సభ ఎన్నికలకు సంబంధించి రెండో రోజూ శుక్రవారం భారీగా నామినేషన్లు దాఖలయ్యాయి. మొత్తం 51 మంది నామినేషన్లు వేశారు. చేవెళ్ల లోక్‌సభ నియోజకవర్గానికి సంబంధించి ముగ్గురు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారని రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ శశాంక తెలిపారు. బీఎల్ఎఫ్ ఫ్రంట్ ఆధ్వర్యంలో ఎంసీపీఐ(యూ) అభ్యర్థిగా వనం సుధాకర్, ఇండియన్ నేషనల్ లీగ్ పార్టీ అభ్యర్థిగా ముహమ్మద్ చాంద్ పాషా, బీఆర్‌ఎస్ అభ్యర్థి కాసాని జ్ఞానేశ్వర్ తరపున ప్రతిపాదకులు మేకల భిక్షపతి నామినేషన్ వేశారు.నల్లగొండ పార్లమెంటు నియోజకవర్గానికి నాలుగు నామినేషన్లు దాఖలయ్యాయి. స్వతంత్ర అభ్యర్థిగా బండారు నాగరాజు, ధర్మసమాజ్ పార్టీ తరపున తలారి రాంబాబు ఒక సెట్ నామినేషన్ దాఖలు చేశారు. మార్క్సిస్ట్ కమ్యూనిస్టు పార్టీ ఆఫ్ ఇండియా (యునైటెడ్) తరపున వసుకుల మట్టయ్య, కిన్నెర యాదయ్య స్వతంత్ర అభ్యర్థిగా ఒక సెట్ నామినేషన్ వేశారు. రిటర్నింగ్ అధికారి దాసరి హరిచందనకు వీరు నామినేషన్ పత్రాలను సమర్పించారు. భువనగిరిలో ఐదు నామినేషన్లు దాఖలయ్యాయని రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ హనుమంతు కే జెండగే ఒక ప్రకటనలో తెలిపారు. సీపీఐ(ఎం) అభ్యర్థి ఎండీ జహంగీర్ ఒక సెట్ నామినేషన్ వేశారు. బీజేపీ అభ్యర్థి డాక్టర్ బూర నర్సయ్యగౌడ్, సోషలిస్ట్ పార్టీ (ఇండియా) అభ్యర్థిగా రచ్చ సుభద్రారెడ్డి, స్వతంత్ర అభ్యర్థులుగా మెగావత్ చందు నాయక్, రేకల సైదులు ఒక సెట్ నామినేషన్ వేశారు.నాగర్‌కర్నూల్ లోక్‌సభ నియోజకవర్గానికి సంబంధించి బీఆర్‌ఎస్ నుంచి ఆర్‌ఎస్ ప్రవీణ్ కుమార్ నామినేషన్ వేశారు. మహబూబ్‌నగర్‌లో బీఆర్‌ఎస్ అభ్యర్థిగా మన్నె శ్రీనివాస్‌రెడ్డి, కాంగ్రెస్ నుంచి వంశీచందర్‌రెడ్డి, స్వతంత్ర అభ్యర్థులుగా హరేందర్ రెడ్డి, శ్రీధర్‌రెడ్డి, సరోజమ్మ, ఉమా శంకర్ నామినేషన్లు వేశారు. ఆదిలాబాద్ పార్లమెంట్ నియోజకవర్గ స్థానానికి ఒక నామినేషన్ దాఖలైంది. కలెక్టర్ ఛాంబర్‌లో ఏర్పాటు చేసిన ఆర్ఓ కార్యాలయంలో కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణ తరపున ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్, కాంగ్రెస్ ఆదిలాబాద్ అసెంబ్లీ ఇన్‌చార్జి కంది శ్రీనివాస్‌రెడ్డి, బోథ్ అసెంబ్లీ ఇన్‌చార్జి ఆడె గజేందర్, కరీం, నాయకులు శ్రీలేఖ ఒక సెట్ నామినేషన్ దాఖలు చేశారు. దీంతో ఇప్పటివరకు మొత్తం మూడు నామినేషన్‌లు దాఖలయ్యాయి.

నిజామాబాద్ లోక్‌సభ నియోజకవర్గానికి రెండోరోజూ ఆరుగురు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారని రిటర్నింగ్ అధికారి, జిల్లా కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు తెలిపారు. బీఆర్‌ఎస్ అభ్యర్థి బాజిరెడ్డి గోవర్ధన్ రెండు సెట్లు, బీజేపీ అభ్యర్థి అరవింద్ ధర్మపురి నామినేషన్ దాఖలు చేశారు. బహుజన్ ముక్తి పార్టీ అభ్యర్థిగా దేవతి శ్రీనివాస్, స్వతంత్ర అభ్యర్థులు రాపెల్లి శ్రీనివాస్, రాగి అనిల్ ధర్మ సమాజ్ పార్టీ అభ్యర్థి కండెల సుమన్ నామినేషన్ వేశారు.

మెదక్ లోక్‌సభ నియోజకవర్గానికి నాలుగు నామినేషన్లు దాఖలయ్యాయి. ప్రజా వెలుగు పార్టీ నుంచి సారా యాదగిరి గౌడ్, స్వతంత్ర అభ్యర్థులు బొమ్మల విజయ్ కుమార్, తుమ్మలపల్లి పద్వీరాజ్, పిరమిడ్ పార్టీ ఆఫ్ ఇండియా అభ్యర్థి గొల్లపల్లి సాయి గౌడ్ నామినేషన్లు వేశారు. జహీరాబాద్ లోక్‌సభ నియోజకవర్గానికి సంబంధిం చి ముగ్గురు నామినేషన్లు దాఖలు చేశారు. స్వతంత్ర అభ్యర్థులుగా బి.మారుతీరావు, కె.ఆనందీశ్వర్ ఒక్కొక్క సెట్ నామినేషన్ పత్రాలు, మహాదేవ్ స్వామి రెండు సెట్ల నామినేషన్ పత్రాలు సమర్పించారు. మహబూబాబాద్ పార్లమెంట్ స్థానానికి నలుగురు అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేశారు. కాంగ్రెస్ అభ్యర్థి పోరిక బలరాం నాయక్ రెండు సెట్ల నామినేషన్ పత్రాలు అందజేశారు. స్వతంత్ర అభ్యర్థులు పాల్వంచ దుర్గ, బోడ అనిల్ నాయక్, ఆధార్ పార్టీ బలపరిచిన అభ్యర్థి జాటోత్ రఘు నాయక్ నామినేషన్ దాఖలు చేసినట్టు రిటర్నింగ్ అధికారి అద్వైత్ కుమార్ సింగ్ తెలిపారు. ఖమ్మం పార్లమెంటు స్థానానికి బీజేపీ అభ్యర్థి తాండ్ర వినోద్‌రావు నామినేషన్ వేసిన సందర్భంగా ఖమ్మంలో భారీ రోడ్ షో నిర్వహించారు. కేంద్ర మంత్రి రాజ్‌నాథ్ సింగ్ హాజరయ్యారు.

హైదరాబాద్ పార్లమెంట్ పరిధిలో ఇద్దరు నామినేషన్లు చేశారు. హైదరాబాద్ సిట్టింగ్ ఎంపీ, ఎంఐఎం అధినేత అసదుద్దీన్ ఓవైసీ ఒక్క సెట్ నామినేషన్ పత్రాలు దాఖలు చేయగా, స్వతంత్ర అభ్యర్థిగా మహమ్మద్ అక్రమ్ అలీఖాన్ ఒక్క సెట్ నామినేషన్ పత్రాలను రిటర్నింగ్ ఆఫీసర్ అనుదీప్ దురిశెట్టికి సమర్పించారు. సికింద్రాబాద్ పార్లమెంట్ పరిధిలో రెండో రోజు ఆరుగురు నామినేషన్ వేశారు. బీజేపీ నుంచి కిషన్‌రెడ్డి 4 సెట్ల నామినేషన్ పత్రాలను దాఖలు చేశారు. బీఆర్‌ఎస్ నుంచి పద్మారావు గౌడ్ 2 సెట్లు, ఇండిపెండెంట్ అభ్యర్థి చంద్రశేఖర్ ఒక్క సెట్, ఎస్‌యూసీఐ (కమ్యూనిస్టు) నుంచి ఆర్.గంగాధర ఒక్క సెట్, యుగ తులసి పార్టీ నుంచి కె.శివకుమార్ ఒక్క సెట్, సోషలిస్ట్ పార్టీ(ఇండియా) నుంచి బి.సునితారాణి ఒక్క సెట్ నామినేషన్‌ను రిటర్నింగ్ ఆఫీసర్ హెమంత్ కేశవ్ పాటిల్‌కు అందజేశారు. మేడ్చల్ పార్లమెంట్ స్థానానికి ఐదుగురు స్వతంత్ర అభ్యర్థులు నామినేషన్లు వేసినట్టు మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా ఎన్నికల అధికారి గౌతమ్ తెలిపారు. ఓరుగంటి వెంకటేశ్వర్లు, పెండ్యాల సాయి వరప్రసాద్, రాజేష్ మిశ్రా శివ్, చలిక చంద్రశేఖర్, ఒక్కొక్క సెట్ నామినేషన్ పత్రాలు దాఖలు చేయగా, కుడుపూడి వివిఎస్ నారాయణ రెండు సెట్ల నామినేషన్ పత్రాలు వేశారు.

ఈబీ కుంభకోణంపై విచారణ జరపాలి

- దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలి
- నల్లధన్నాన్ని తెల్లధనంగా మార్చేందుకే ఈ బాండ్లు
- ప్రత్యక్ష పన్నుల వాటాను 12 నుంచి 13 శాతానికి పెంచాలి
- పౌరసమాజంలో చైతన్యం మరింతగా పెరగాలి
- అప్పుడే నల్లధనానికి అడ్డుకట్ట : వెబినార్‌లో ప్రముఖ ఆర్థిక వేత్త, జేఎన్‌యూ రిటైర్డ్ ప్రొఫెసర్ అరుణ్ కుమార్



నవతెలంగాణ బ్యూరో -హైదరాబాద్

ఎన్నికల బాండ్ల కుంభకోణంపై సుప్రీంకోర్టు మాజీ న్యాయయూర్తి, లేదా స్వతంత్ర సంస్థతో దర్యాప్తు చేసి, దోషులపై కఠిన చర్యలు తీసుకోవాలని ప్రముఖ ఆర్థిక వేత్త, జేఎన్‌యూ రిటైర్డ్ ప్రొఫెసర్ అరుణ్ కుమార్ అన్నారు. శుక్రవారం హైదరాబాద్‌లోని సుందరయ్య విజ్ఞాన కేంద్రంలో "ఎన్నికల బాండ్లు...నల్లధన్నాన్ని అరికట్టాయా?" అనే అంశంపై జరిగిన వెబినార్‌లో ఆయన ముఖ్యవక్తగా పాల్గొని ప్రసంగించారు. బీజేపీ సర్కార్ తీసుకొచ్చిన ఈ విధానం వల్ల నల్లధనం తగ్గక పోగా, వాటిని చట్టబద్ధంగా చలామణి చేసేందుకు మార్గం సుగమమైందని ఆరోపించారు. పారిశ్రామిక వేత్తలు, వ్యాపారులు, బడా కాంట్రాక్టర్లు, వ్యక్తులకు ఆర్థిక ప్రయోజనం చేకూర్చడం, అందుకు బదులుగా వారి నుంచి ఎన్నికల బాండ్ల రూపంలో బీజేపీ లబ్ది పొందుతోందని విమర్శించారు. తమ మాట వినని వారిపై సీబీఐ, ఈడీ, ఐటీ తదితర సంస్థలతో దాడులు చేయిస్తోందని విమర్శించారు. రూ.76 వేల కోట్ల నష్టాల్లో ఉన్న భారతీ ఎయిర్‌టెల్ సంస్థ బాండ్లు కొనుగోలు చేసిన తర్వాతే టెలికాం, స్పెక్ట్రమ్ పాలసీని వారికనుకూలంగా మార్పులు చేశారని గుర్తు చేశారు. ఫలితంగా ఆ సంస్థకు అనేక రాయితీలు దక్కాయని చెప్పారు. ఢిల్లీ లిక్కర్ కుంభకోణంలో అప్రూవర్‌గా మారిన వ్యక్తి బీజేపీకి రూ.5 కోట్లు ఎన్నికల బాండ్ల రూపంలో చెల్లించిన తర్వాతే అతనికి బెయిల్ లభించిందని విమర్శించారు. ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంట్ ఎన్నికల్లో దాదాపు రూ.లక్ష కోట్ల వరకు ఖర్చవుతాయని భావిస్తున్న నేపథ్యంలో అందుకు అభ్యర్థులు చేసే ఖర్చును రెండు నుంచి మూడు శాతం మాత్రమే ఎన్నికల సంఘానికి చెబుతున్నారని గుర్తు చేశారు. నిబంధనల ప్రకారం పోటీ చేసే అభ్యర్థి రూ.75 నుంచి రూ.95 లక్షల వరకు మాత్రమే ఖర్చు చేయాలి, కానీ నేడు సగటున రూ.50 కోట్ల వరకు ఖర్చు చేస్తున్నారని విమర్శించారు. ఎన్నికల్లో లెక్కకు రాని మిగతా సొమ్మంతా నల్లధనమేనని పేర్కొన్నారు. ఈ విధానంలో ఎవరు ఎన్ని నిధులిస్తున్నారు? ఎవరికి ఇస్తున్నారు? అనే విషయం గోప్యంగా ఉంచారని తెలిపారు. ఫలితంగా ఈ నిధుల సేకరణలో అనేక అవినీతి అక్రమాలు చోటు చేసుకున్నాయని పేర్కొన్నారు. "ఎన్నికల బాండ్ల వల్ల రాజకీయాల్లో కార్పొరేట్లు, పెట్టుబడిదారులు, కంపెనీల ప్రాబల్యం పెరుగుతోంది. ఫలితంగా దేశ రాజకీయ, ఆర్థిక, పారిశ్రామిక, సామాజిక రంగాలు తీవ్రంగా ప్రభావితమవుతాయి. పాలన, పాలసీల రూపకల్పన, సంక్షేమ పథకాల అమలు అన్ని వారి కనుసన్నల్లోనే జరుగుతాయి. ఇది ప్రజాస్వామ్యానికి ప్రమాదకరం. నల్లధనాన్ని అరికట్టేందుకు ప్రత్యక్ష పన్నుల వాటాను స్థూల జాతీయోత్పత్తిలో 12 నుంచి 13 శాతం వరకు పెంచాలి. ప్రశ్నించే తత్వంతో పాటు అన్ని రంగాల్లో జవాబుదారీ తనం పెరగాలి. ప్రజల్లో చైతన్యం రావాలి. అప్పుడే నల్లధనాన్ని కొంతలో కొంతైనా అరికట్టవచ్చు" అని ఆయన తెలిపారు. ఎస్‌వీకే మేనేజింగ్ కమిటీ కార్యదర్శి ఎస్.వినయకుమార్ సమన్వయకర్తగా వ్యవహరించిన వెబినార్‌లో కొండూరి వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎవరి ధీమా వారిదే

- ఆసక్తికరంగా సార్వత్రికం
- మూడు పార్టీల మధ్య 'జంగ్'
- సర్వే సంస్థల హడావిడి
- ఇంటెలిజెన్స్ ఆరాటం
- ఎర్రటి ఎండల్లో ప్రచారం
- అప్రమత్తతలో రాజకీయ పార్టీలు

నవతెలంగాణ ప్రత్యేక ప్రతినిధి-హైదరాబాద్

తెలంగాణలో పార్లమెంటు ఎన్నికలు ఆసక్తిని రేపుతున్నాయి. మరో మూడు వారాల్లో పోలింగ్ జరగనున్న నేపథ్యంలో రాజకీయ పార్టీల్లో హడావిడి పెరిగింది. రెండు రోజులుగా నామినేషన్ల స్వీకరణ సైతం జరుగుతోన్నది. 17 లోక్‌సభ స్థానాలకు మే 13న పోలింగ్ నిర్వహించనున్నారు. దేశవ్యాప్త ఎన్నికల ప్రక్రియలో భాగంగా నాలుగో దశలో ఈ ఎన్నికలు జరగనున్నాయి. రాష్ట్రంలో అధికార కాంగ్రెస్, ప్రతిపక్ష బీఆర్‌ఎస్, కేంద్రంలో అధికారంలో ఉన్న బీజేపీ, సీపీఐ(ఎం), ఏఐఎంఐఎం తదితర పార్టీలు ఎన్నికల బరిలో ఉన్నాయి. తమ సత్తా చాటేందుకు శ్రమిస్తున్నాయి. ఎర్రటి ఎండల్లో ప్రచార కార్యక్రమాలను ముమ్మరం చేస్తున్నాయి. దాదాపు 3.31 కోట్లకుపైగా ఓటర్లు తమ తమ ఎంపీలను ఎన్నుకోనున్నారు. ఇదిలావుండగా మధ్యలో ప్రముఖ టీవీలు, సర్వే సంస్థలు, ప్రభుత్వ ఇంటెలిజెన్స్ సైతం హడావిడి చేస్తున్నాయి. ఆరాటపడుతున్నాయి.

వచ్చే ఐదేండ్ల దేశ భవిత్యాన్ని ప్రజలు ఎవరి చేతుల్లో పెట్టబోతున్నారనే సంగతిని ముందుగానే పసిగట్టేందుకు ప్రయత్నాలు చేస్తున్నాయి. ఆసక్తి, అప్రమత్తతను ప్రదర్శిస్తున్నాయి. మధ్యలో సెంట్రల్ ఇంటెలిజెన్స్ సైతం డేగ కన్నేసింది. రాష్ట్రంలో అణువణువూ గాలిస్తోంది. కాగా ఈ ఎన్నికల్లో అన్నీ పార్టీలు తమ గెలుపు పట్ల ధీమాతో ఉన్నాయి. ప్రధానంగా కాంగ్రెస్, బీజేపీ, బీఆర్‌ఎస్ తమ పట్టును నిలుపుకునేందుకు ప్రయత్నిస్తున్నాయి. ఎక్కడిక్కడ సభలు, సమావేశాల ద్వారా ప్రజలను కూడగట్టి ఓట్లరూపంలో సొమ్ముచేసుకునేందుకు కృషిచేస్తున్నాయి. మ్యానిఫెస్టోల ద్వారా తమ విధానాలను ప్రజల ముందుంచే ప్రయత్నాలు చేస్తున్నాయి. కాంగ్రెస్ ఏకంగా తమ జాతీయ పార్టీ మ్యానిఫెస్టోను హైదరాబాద్ సమీపంలోని తుక్కుగూడలో విడుదల చేసింది.

బీజేపీ సైతం తెలుగు కాపీని ప్రజలకు పంపింది. బీఆర్‌ఎస్ తమ విధానాలను ఎప్పటికప్పుడు చెబుతూనే ఉంది. మొత్తం 17 లోక్‌సభ స్థానాలకుగాను మూడు ఎస్సీ, రెండు ఎస్టీ సీట్లు. ఎలాంటి పరిస్థితుల్లోనూ 14 నుంచి 15 స్థానాల్లో గెలుపొందాలని కాంగ్రెస్ చెమటోడుస్తోంది.

మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్
MANAPPURAM HOME FINANCE LTD.
గతంలో మణప్పురం హోమ్ ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్
CIN : U65923K12010PIC039179
రిజిష్టర్డు ఆఫీస్: IV/470A (OLD)W/ 638A (NEW), మణప్పురం హౌస్‌వలపాడ్ త్రిస్సూర్, కేరళ-680567
కార్పొరేట్ ఆఫీస్: మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్, మూడవ అంతస్తు, యూనిట్ నెం.301 నుండి 315, ఎ వింగ్, 'కనకియా వాల్ స్ట్రీట్', అంధేరి-కుర్లా రోడ్, అంధేరి ఈస్ట్, ముంబై 400093, మహారాష్ట్ర. ఫోన్ నెంబర్: 022-66211000, వెబ్‌సైట్: www.manappuramhomefin.com

స్వాధీనతా ప్రకటన (స్థిరాస్తి కొరకు)

ఏదైతే, దిగువ సంతకందారుడు **మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్** ("MAHOFIN") యొక్క అధీకృత అధికారిగా సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ *[యాక్ట్] 2002 (54 ఆఫ్ 2002) క్రింద మరియు సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002 యొక్క రూల్ 9తో చదువబడే సెక్షన్ 13(12) క్రింద సంక్రమించిన అధికారాలను వినియోగించి నోటీసులో తెలిపిన విధంగా రుణగ్రహీతలు మరియు సహ-రుణగ్రహీతలు సదరు నోటీసు స్వీకరణ తేది నుండి 60 రోజులలోగా నోటీసులో పేర్కొన్న మొత్తం తిరిగి చెల్లించవలసిందిగా కోరుతూ **డిమాండ్ నోటీసు** జారీ చేయబడింది. రుణగ్రహీత మొత్తాన్ని తిరిగి చెల్లించుటలో విఫలం చెందినారు, సదరు రూల్స్ యొక్క 9తో చదువబడే సదరు *[చట్టం] యొక్క సెక్షన్ 13(4) క్రింద అతను సంక్రమించిన అధికారాలను వినియోగించి క్రింద వివరించబడిన ఆస్తిని దిగువసంతకందారుడు **లాంఛనప్రాయంగా స్వాధీనం** చేసుకున్నారని ప్రత్యేకంగా రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకానికి ఇందుమూలంగా నోటీసు ఇవ్వడమైనది. సదరు ఆస్తితో ఏవిధమైన లావాదేవీలు నిర్వహించరాదని, దిగువ సంబంధిత ఆస్తులతో నిర్వహించబడు ఏవేని లావాదేవీలు మొత్తం **మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్** యొక్క చార్జ్‌కు లోబడి మాత్రమే జరుగవలెనని ప్రత్యేకించి రుణగ్రహీత మరియు సాధారణ ప్రజానీకాన్ని ఇందుమూలంగా హెచ్చరించడమైనది.

క్ర. సం	రుణగ్రహీత/ సహా-రుణగ్రహీత పేరు/ ఎల్ఏఎన్ / బ్రాంచ్	సృష్టించబడిన వడ్డీకి సంబంధించి సెక్యూర్డ్ అస్సెట్ యొక్క వివరణ	డిమాండ్ నోటీసు పంపబడిన తేది & బాకీపడిన మొత్తం	స్వాధీనతా తేది
1	గణేష్ బాల్నె, బాలెన్న సువర్ణ, బాల్నె సుప్రియ, గోపగాని శ్రీనివాస్, /NLAP0025000040/ విజయవాడ	ఇంటి నెం.2-3& 2-3/ఎ, సిద్ధాపూర్ గ్రామం, గ్రంథాలయానికి ఎదురు వీధి, వరంగల్, గ్రంథాలయం వీధి, హసనపర్తి, పి.ఓ. సిద్ధాపూర్, వరంగల్, తెలంగాణ, పిన్: 506006.	28-01-2024 & Rs. 8,81,381/-	16-04-2024

తేది:20, ఏప్రిల్, 2024
ప్రదేశం: ఆంధ్రప్రదేశ్
సం/-
అధీకృత అధికారి
మణప్పురం హోమ్ ఫైనాన్స్ లిమిటెడ్

టెట్ దరఖాస్తుకు నేడే ఆఖరు

- ఇప్పటి వరకు 2.63 లక్షల దరఖాస్తులు

నవతెలంగాణ బ్యూరో - హైదరాబాద్

రాష్ట్రంలో ఉపాధ్యాయ అర్హత పరీక్ష (టెట్) దరఖాస్తు గడువు శనివారంతో ముగియనుంది. ఈ మేరకు ఎస్‌సీఈఆర్టీ డైరెక్టర్, టెట్ కన్వీనర్ ఎం రాధారెడ్డి శుక్రవారం ఒక ప్రకటన విడుదల చేశారు. టెట్ పేపర్-1కు 93,817 మంది, పేపర్-2కు 1,69,411 మంది కలిపి 2,63,228 మంది అభ్యర్థులు దరఖాస్తు చేశారని పేర్కొన్నారు. శుక్రవారం ఒక్క రోజే పేపర్-1కు 899 మంది, పేపర్-2కు 2,420 మంది కలిపి మొత్తం 3,319 మంది అభ్యర్థులు దరఖాస్తు చేశారని వివరించారు. ఇప్పటి వరకు 14,302 మంది అభ్యర్థులు ఆన్‌లైన్‌లో దరఖాస్తులను సవరణ చేసుకున్నారని తెలిపారు. ఇందులో పేపర్-1కు 5,329 మంది, పేపర్-2కు 8,973 మంది ఉన్నారని పేర్కొన్నారు. దరఖాస్తుల సవరణకూ శనివారం వరకే గడువుందని వివరించారు. వచ్చేనెల 20 నుంచి జూన్ మూడో తేదీ వరకు టెట్ రాతపరీక్షలను ఆన్‌లైన్‌లో కంప్యూటర్ ఆధారిత పరీక్ష (సీబీటీ) విధానంలో నిర్వహిస్తారు. ఇతర వివరాల కోసం https://schooledu.telangana.gov.in వెబ్‌సైట్‌ను సంప్రదించాల్సి ఉంటుంది.

వడదెబ్బతో వ్యక్తి మృతి

నవతెలంగాణ-మణుగూరు

వడదెబ్బకు ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలం పరిధిలో శుక్రవారం జరిగింది. శేషగిరి నగర్ ప్రాంతానికి చెందిన వేర్పుల వెంకటేశ్వర్లు (47) ఉన్నత చదువులు చదివి ఉద్యోగం లేక రోజువారి కూలీగా పనికి వెళ్తూ జీవనం కొనసాగిస్తున్నాడు. శుక్రవారం కూడా కూలీకి వెళ్లాడు. వడదెబ్బ తగలడంతో ఇంటికి వచ్చి సొమ్మసిల్లిపడి అక్కడికక్కడే మృతి చెందాడు. మృతునికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు. కాగా, మృతుడు ఉన్నత చదువుల్లో గోల్డ్ మెడల్ సాధించి కొంతకాలం పాటు ప్రయివేటు ఉపాధ్యాయుడిగా పని చేశాడు. కుటుంబ కలహాల వల్ల ఉద్యోగం మానేసి రోజువారి కూలీకి వెళ్ళి మరణించడంతో శేషగిరి నగర్‌లో విషాదం నెలకొన్నది.

ఫారం-సి
బహిరంగ ప్రకటన

(ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టసీలోని రూల్ 9(1) ప్రకారం (అప్లికేషన్ టు అడ్జుడికేటింగ్ అథారిటీ ఫర్ బ్యాంక్రప్టసీ ప్రాసెస్ ఫర్ పర్సనల్ గ్యారంటర్స్ టు కార్పొరేట్ డెటార్స్) రూల్స్, 2019) క్రింద)
మెసర్స్ చదలవాడ ఇన్‌ఫ్రాటెక్ లిమిటెడ్ యొక్క వ్యక్తిగత హామీదారు
సిహెచ్.హరనాథ బాబు యొక్క రుణగ్రహీలు శ్రద్ధ వహించుట.

ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా సిపి (ఐబి) నెం.227/123/హెచ్‌డిబి/2023లో 15-04-2024న (18-04-2024న కాపీ అందుబాటులోకి వచ్చింది) శ్రీ.ఎం.హరనాథ బాబు, తండ్రి శ్రీ.ప్రమధామయ్య, 4వ లేన్, విద్యానగర్, కొత్తపేట, వినుకొండ, గుంటూరు జిల్లా, ఆం.ప్ర-522647 (బ్యాంక్రప్ట్ యొక్క చివరగా తెలిసిన చిరునామా) వారికి వ్యతిరేకంగా బ్యాంక్రప్టసీ ప్రాసెస్‌ను ప్రారంభించుటకు కోడ్‌లోని సెక్షన్ 60 క్రింద బ్యాంక్రప్టసీ కేసులో గౌరవ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, హైదరాబాద్ బెంచ్ ఆదేశించింది.

ఎం.హరనాథ బాబు యొక్క రుణదాతలను రుజువులతో తమ క్లెయిమ్‌లను 27-04-2024న లేదా అంతకు ముందు (అనగా, పబ్లిక్ నోటీసు జారీచేసిన తేదీ నుండి ఏడు రోజులలోపు) ఎంఎంఆర్ లయన్ కార్ప్, 4వ అంతస్తు, హెచ్ఎస్ఆర్ ఈడెన్ రోడ్ నెం:2, బంజారా హిల్స్, హైదరాబాద్-500034 లోని బాంక్రప్టసీ ట్రస్టీకి సమర్పించవలసిందిగా కోరుతున్నారు. ఇ-మెయిల్: irppgchadalavada@gmail.com

రుణదాతలు వారి క్లెయింలను సమర్పించుటకు చివరి తేది.27-04-2024. రుణదాతలను వారి క్లెయింలను ఎలక్ట్రానికల్లీ రూపంలో లేదా నేరుగా లేదా రిజిస్టర్డు పోస్ట్ లేదా స్పీడ్ పోస్ట్ లేదా కొరియర్ ద్వారా సమర్పించాలి. అదనపు వివరాలు దిగువ ఇవ్వబడినవి.

క్ర.సం.	బ్యాంక్రప్ట్ యొక్క వివరాలు	
1.	బ్యాంక్రప్ట్ పేరు	ఎం.హరనాథ బాబు
2.	బ్యాంక్రప్ట్‌చిరునామా	4వ లేన్, విద్యానగర్, కొత్తపేట, వినుకొండ గుంటూరు జిల్లా, ఆం.ప్ర-522647
3.	బ్యాంక్రప్టసీ ప్రారంభ తేది	15.04.2024 (18.04.2024న కాపీ అందుబాటులోకి వచ్చింది)
4.	క్లెయింలు దాఖలుచేయుటకు చివరి తేది	27.04.2024
	బ్యాంక్రప్టసీ ట్రస్టీ వివరాలు	
6.	బ్యాంక్రప్టసీ ట్రస్టీగా వ్యవహరిస్తున్న ఇన్సాల్వెన్సీ ప్రొఫెషనల్ వారి పేరు మరియు రిజిస్ట్రేషన్ నెంబరు	ఎం.మధుసూధన రెడ్డి Reg.No. IBBI/IPA-001/IP-P00843/2017-2018/11427 AFA No. AA1/11427/02/291024/106193 Valid up to 29-10-2024
7.	బోర్డులో నమోద చేసినట్లు బ్యాంక్రప్టసీ ట్రస్టీ పేరు మరియు ఇ-మెయిల్	ఎంఎంఆర్ లయన్ కార్ప్, 4వ అంతస్తు, హెచ్ఎస్ఆర్ ఈడెన్ రోడ్ నెం.2, బంజారాహిల్స్, హైదరాబాద్-500034. Email: mmreddyandco@gmail.com Mob. No. 9848271555
8.	బ్యాంక్రప్టసీ ట్రస్టీతో సంప్రదింపులకు ఉపయోగించబడు చిరునామా మరియు ఇ-మెయిల్	ఎంఎంఆర్ లయన్ కార్ప్, 4వ అంతస్తు, హెచ్ఎస్ఆర్ ఈడెన్ రోడ్ నెం.2, బంజారాహిల్స్, హైదరాబాద్-500034. E-mail: irppgchadalavada@gmail.com

గమనిక: ఇన్సాల్వెన్సీ అండ్‌బ్యాంక్రప్టసీ కోడ్, 2016 మరియుఏదేని ఇతర వర్తించు చట్టాలలోని నియమాలను అనుసరించి తప్పుడు లేదా తప్పుత్రోవ పట్టించు క్లెయిం దాఖలుచేయుట జరిమానాలు విధించబడతాయి లేదా జైలు శిక్షకు దారితీయును.
మాలిగి మధుసూధన రెడ్డి
బ్యాంక్రప్టసీ ట్రస్టీ
సిహెచ్.అదెయ్య విషయంలో, మెసర్స్ చదలవాడ ఇన్‌ఫ్రాటెక్ లిమిటెడ్ యొక్క పిజి
Reg.No:IBBI/IPA-001/IP-P00843/2017- 2018/11427
AFA No. AA1/11427/02/291024/106193 29-10-2024 వరకు చెల్లుబాటు
Mob No: 9848271555
తేది: 20-04-2024, ప్రదేశం: హైదరాబాద్

ఫారం-సి
బహిరంగ ప్రకటన

(ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టసీలోని రూల్ 9(1) ప్రకారం (అప్లికేషన్ టు అడ్జుడికేటింగ్ అథారిటీ ఫర్ బ్యాంక్రప్టసీ ప్రాసెస్ ఫర్ పర్సనల్ గ్యారంటర్స్ టు కార్పొరేట్ డెటార్స్) రూల్స్, 2019) క్రింద)
మెసర్స్ చదలవాడ ఇన్‌ఫ్రాటెక్ లిమిటెడ్ యొక్క వ్యక్తిగత హామీదారు
సిహెచ్.రవీంద్ర బాబు యొక్క రుణగ్రహీలు శ్రద్ధ వహించుట.

ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా సిపి(ఐబి) నెం.223/123/హెచ్‌డిబి/2023లో 15-04-2024న (18-04-2024న కాపీ అందుబాటులోకి వచ్చింది) శ్రీ.సిహెచ్. రవీంద్ర బాబు తండ్రి సిహెచ్.అదెయ్య, ఇ.నెం. 8-3-988/19, ఎస్‌బిహెచ్ కాలనీ, శ్రీనగర్ కాలనీ, హైదరాబాద్, టిఎస్-500073 (బ్యాంక్రప్ట్ యొక్క చివరగా తెలిసిన చిరునామా) వారికి వ్యతిరేకంగా బ్యాంక్రప్టసీ ప్రాసెస్‌ను ప్రారంభించుటకు కోడ్‌లోని సెక్షన్ 60 క్రింద బ్యాంక్రప్టసీ కేసులో గౌరవ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, హైదరాబాద్ బెంచ్ ఆదేశించింది.

సిహెచ్.రవీంద్ర బాబు యొక్క రుణదాతలను రుజువులతో తమ క్లెయిమ్‌లను 27-04-2024న లేదా అంతకు ముందు (అనగా, పబ్లిక్ నోటీసు జారీచేసిన తేదీ నుండి ఏడు రోజులలోపు) ఎంఎంఆర్ లయన్ కార్ప్, 4వ అంతస్తు, హెచ్ఎస్ఆర్ ఈడెన్‌రోడ్ నెం:2, బంజారా హిల్స్, హైదరాబాద్-500034 లోని బాంక్రప్టసీ ట్రస్టీకి సమర్పించవలసిందిగా కోరుతున్నారు. ఇ-మెయిల్: irppgchadalavada@gmail.com

రుణదాతలు వారి క్లెయింలను సమర్పించుటకు చివరి తేది.27-04-2024. రుణదాతలను వారి క్లెయింలను ఎలక్ట్రానికల్లీ రూపంలో లేదా నేరుగా లేదా రిజిస్టర్డు పోస్ట్ లేదా స్పీడ్ పోస్ట్ లేదా కొరియర్ ద్వారా సమర్పించాలి. అదనపు వివరాలు దిగువ ఇవ్వబడినవి.

క్ర.సం.	బ్యాంక్రప్ట్ యొక్క వివరాలు	
1.	బ్యాంక్రప్ట్ పేరు	సిహెచ్.రవీంద్ర బాబు
2.	బ్యాంక్రప్ట్ చిరునామా	ఇ.నెం.8-3-988/19, ఎస్‌బిహెచ్ కాలనీ, శ్రీనగర్ కాలనీ, హైదరాబాద్-500073
3.	బ్యాంక్రప్టసీ ప్రారంభ తేది	15.04.2024 (18.04.2024న కాపీ అందుబాటులోకి వచ్చింది)
4.	క్లెయింలు దాఖలుచేయుటకు చివరి తేది	27.04.2024
	బ్యాంక్రప్టసీ ట్రస్టీ వివరాలు	
6.	బ్యాంక్రప్టసీ ట్రస్టీగా వ్యవహరిస్తున్న ఇన్సాల్వెన్సీ ప్రొఫెషనల్ వారి పేరు మరియు రిజిస్ట్రేషన్ నెంబరు	ఎం.మధుసూధన రెడ్డి Reg.No. IBBI/IPA-001/IP-P00843/2017-2018/11427 AFA No. AA1/11427/02/291024/106193 Valid up to 29-10-2024
7.	బోర్డులో నమోద చేసినట్లు బ్యాంక్రప్టసీ ట్రస్టీ పేరు మరియు ఇ-మెయిల్	ఎంఎంఆర్ లయన్ కార్ప్, 4వ అంతస్తు, హెచ్ఎస్ఆర్ ఈడెన్ రోడ్ నెం.2, బంజారాహిల్స్, హైదరాబాద్-500034. Email: mmreddyandco@gmail.com Mob. No. 9848271555
8.	బ్యాంక్రప్టసీ ట్రస్టీతో సంప్రదింపులకు ఉపయోగించబడు చిరునామా మరియు ఇ-మెయిల్	ఎంఎంఆర్ లయన్ కార్ప్, 4వ అంతస్తు, హెచ్ఎస్ఆర్ ఈడెన్ రోడ్ నెం.2, బంజారాహిల్స్, హైదరాబాద్-500034. E-mail: irppgchadalavada@gmail.com

గమనిక: ఇన్సాల్వెన్సీ అండ్‌బ్యాంక్రప్టసీ కోడ్, 2016 మరియుఏదేని ఇతర వర్తించు చట్టాలలోని నియమాలను అనుసరించి తప్పుడు లేదా తప్పుత్రోవ పట్టించు క్లెయిం దాఖలుచేయుట జరిమానాలు విధించబడతాయి లేదా జైలు శిక్షకు దారితీయును.
మాలిగి మధుసూధన రెడ్డి
బ్యాంక్రప్టసీ ట్రస్టీ
సిహెచ్.అదెయ్య విషయంలో, మెసర్స్ చదలవాడ ఇన్‌ఫ్రాటెక్ లిమిటెడ్ యొక్క పిజి
Reg.No:IBBI/IPA-001/IP-P00843/2017- 2018/11427
AFA No. AA1/11427/02/291024/106193 29-10-2024 వరకు చెల్లుబాటు
Mob No: 9848271555
తేది: 20-04-2024, ప్రదేశం: హైదరాబాద్

ఫారం-సి
బహిరంగ ప్రకటన

(ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టసీలోని రూల్ 9(1) ప్రకారం (అప్లికేషన్ టు అడ్జుడికేటింగ్ అథారిటీ ఫర్ బ్యాంక్రప్టసీ ప్రాసెస్ ఫర్ పర్సనల్ గ్యారంటర్స్ టు కార్పొరేట్ డెటార్స్) రూల్స్, 2019) క్రింద)
మెసర్స్ చదలవాడ ఇన్‌ఫ్రాటెక్ లిమిటెడ్ యొక్క వ్యక్తిగత హామీదారు
సిహెచ్.అదెయ్య యొక్క రుణగ్రహీలు శ్రద్ధ వహించుట.

ఇందుమూలంగా ప్రకటన ఇవ్వడమేమనగా సిపి (ఐబి)నెం.225/123/హెచ్‌డిబి/2023లో 15-04-2024న (18-04-2024న కాపీ అందుబాటులోకి వచ్చింది) శ్రీ.సిహెచ్.అదెయ్య తండ్రి శ్రీ వెంకటస్వామి, ఇ.నెం.8-3-988/19, ఎస్‌బిహెచ్ కాలనీ, శ్రీనగర్ కాలనీ, హైదరాబాద్, టిఎస్-500073 (బ్యాంక్రప్ట్ యొక్క చివరగా తెలిసిన చిరునామా) వారికి వ్యతిరేకంగా బ్యాంక్రప్టసీ ప్రాసెస్‌ను ప్రారంభించుటకు కోడ్‌లోని సెక్షన్ 60 క్రింద బ్యాంక్రప్టసీ కేసులో గౌరవ నేషనల్ కంపెనీ లా ట్రిబ్యునల్, హైదరాబాద్ బెంచ్ ఆదేశించింది.

సిహెచ్.అదెయ్య యొక్క రుణదాతలను రుజువులతో తమ క్లెయిమ్‌లను 27-04-2024న లేదా అంతకు ముందు (అనగా, పబ్లిక్ నోటీసు జారీచేసిన తేదీ నుండి ఏడు రోజులలోపు) ఎంఎంఆర్ లయన్ కార్ప్, 4వ అంతస్తు, హెచ్ఎస్ఆర్ ఈడెన్‌రోడ్ నెం:2, బంజారా హిల్స్, హైదరాబాద్-500034 లోని బాంక్రప్టసీ ట్రస్టీకి సమర్పించవలసిందిగా కోరుతున్నారు. ఇ-మెయిల్: irppgchadalavada@gmail.com

రుణదాతలు వారి క్లెయింలను సమర్పించుటకు చివరి తేది.27-04-2024. రుణదాతలను వారి క్లెయింలను ఎలక్ట్రానికల్లీ రూపంలో లేదా నేరుగా లేదా రిజిస్టర్డు పోస్ట్ లేదా స్పీడ్ పోస్ట్ లేదా కొరియర్ ద్వారా సమర్పించాలి. అదనపు వివరాలు దిగువ ఇవ్వబడినవి.

క్ర.సం.	బ్యాంక్రప్ట్ యొక్క వివరాలు	
1.	బ్యాంక్రప్ట్ పేరు	సిహెచ్.అదెయ్య
2.	బ్యాంక్రప్ట్‌చిరునామా	ఇ.నెం.8-3-988/19, ఎస్‌బిహెచ్ కాలనీ, శ్రీనగర్ కాలనీ, హైదరాబాద్-500073
3.	బ్యాంక్రప్టసీ ప్రారంభ తేది	15.04.2024 (18.04.2024న కాపీ అందుబాటులోకి వచ్చింది)
4.	క్లెయింలు దాఖలుచేయుటకు చివరి తేది	27.04.2024
	బ్యాంక్రప్టసీ ట్రస్టీ వివరాలు	
6.	బ్యాంక్రప్టసీ ట్రస్టీగా వ్యవహరిస్తున్న ఇన్సాల్వెన్సీ ప్రొఫెషనల్ వారి పేరు మరియు రిజిస్ట్రేషన్ నెంబరు	ఎం.మధుసూధన రెడ్డి Reg.No. IBBI/IPA-001/IP-P00843/2017-2018/11427 AFA No. AA1/11427/02/291024/106193 Valid up to 29-10-2024
7.	బోర్డులో నమోద చేసినట్లు బ్యాంక్రప్టసీ ట్రస్టీ పేరు మరియు ఇ-మెయిల్	ఎంఎంఆర్ లయన్ కార్ప్, 4వ అంతస్తు, హెచ్ఎస్ఆర్ ఈడెన్ రోడ్ నెం.2, బంజారాహిల్స్, హైదరాబాద్-500034. Email: mmreddyandco@gmail.com Mob. No. 9848271555
8.	బ్యాంక్రప్టసీ ట్రస్టీతో సంప్రదింపులకు ఉపయోగించబడు చిరునామా మరియు ఇ-మెయిల్	ఎంఎంఆర్ లయన్ కార్ప్, 4వ అంతస్తు, హెచ్ఎస్ఆర్ ఈడెన్ రోడ్ నెం.2, బంజారాహిల్స్, హైదరాబాద్-500034. E-mail: irppgchadalavada@gmail.com

గమనిక: ఇన్సాల్వెన్సీ అండ్ బ్యాంక్రప్టసీ కోడ్, 2016 మరియుఏదేని ఇతర వర్తించు చట్టాలలోని నియమాలను అనుసరించి తప్పుడు లేదా తప్పుత్రోవ పట్టించు క్లెయిం దాఖలుచేయుట జరిమానాలు విధించబడతాయి లేదా జైలు శిక్షకు దారితీయును.
మాలిగి మధుసూధన రెడ్డి
బ్యాంక్రప్టసీ ట్రస్టీ
సిహెచ్.అదెయ్య విషయంలో, మెసర్స్ చదలవాడ ఇన్‌ఫ్రాటెక్ లిమిటెడ్ యొక్క పిజి
Reg.No:IBBI/IPA-001/IP-P00843/2017- 2018/11427
AFA No. AA1/11427/02/291024/106193 29-10-2024 వరకు చెల్లుబాటు
Mob No: 9848271555
తేది: 20-04-2024, ప్రదేశం: హైదరాబాద్